
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
శుక్రవారం | 23 మే 2025











# రాజు అదుర్స్... మినీ మహానాడు

# సూపర్ సక్సెస్

- మినీ మహానాడు లో తమ్ముళ్ళ కోలాహలం
- రాజంపేట పగ్గాలు చమర్తి చేతికే,,,
- మహానాడు లో రాజంపేట సత్తా చాటుదాం
- కార్యకర్తలకు నిరంతరం అండగా ఉంటాం
- కదం తొక్కిన తెలుగు తమ్ముళ్లు
- టిడిపి నీ బలహీనపరిచే ప్రయత్నాలను సహించేది లేదు,,,
- కార్యకర్తల జోలికి వస్తె వైసీపీ నాయకుల ఏం గతి పడుతుందో నిరూపించాం
- కలిసి కట్టుగా పనిచేద్దాం,
- తెలుగు తమ్ముళ్ళ కోసం ఎప్పుడూ అందుబాటులో ఉండడం నా బాధ్యత
- రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు

2 లో



## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి - సీఐటీయూలి




**రాజంపేట మేజర్ న్యూస్:** మున్సిపల్ కార్మికులకు పెండింగ్ ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు పురపాలక కార్యాలయం వద్ద నిరసన తెలుపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాజంపేట పురపాలక పరిధిలో 15 మంది బదిలీ కార్మికులకు మూడు మాసాల నుంచి వేతనాలు ఇవ్వలేదని, పలుమార్లు అధికారులు కలిసి విన్నవించుకున్నా బిల్లులు పెట్టాము రావడం లేదని చెప్పడం తప్ప, సమస్య పరిష్కరించిన దాఖలాలు లేవని అన్నారు. వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని, విరమణ పొందిన కార్మికులకు ప్రతినెల రూ 5 వేలు పింఛన్ మంజూరు చేయాలని., సబ్బులు, నూనె వంటి నిత్యావసర సరుకులు అందజేయాలని కోరారు. కార్మికులకు ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యానికి రూ 50 వేల నుంచి రూ 70 వేల వరకు ఖర్చు చేసుకుని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి రమణ, ప్రసాద్, బుజ్జమ్మ, గంగయ్య, సురేష్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లిం బాలుర కు ఉచితవడుగులు



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణంలోని పాత బస్టాండ్ మసీదు ప్రెసిడెంట్ సయ్యద్ గౌస్ బాషా ఆధ్వర్యంలో గురువారం బాలాజీ నగర్ కు చెందిన పఠాన్ అర్హాన్ ఖాన్ అనే బాలురకు ఉచిత ఒడుగులు (ఖత్నా) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా తమ పిల్లలకు ఒడుగులు చేయించాలంటే తమను సంప్రదిస్తే వారు చెప్పిన రోజు వారికి అనుకూలమైన సమయంలో వడుగులు చేయించి ఉచితంగా మందులతో పాటు ఆహార వస్తువులు కూడా ఇస్తామన్నారు. వివరాలకు 9440415787 నంబర్కు కాల్ చేయాలని ఆయన కోరారు. ఉచిత ఒడుగులు చేయించుకున్న పటాన్ అర్హాన్ ఖాన్ కుటుంబ సభ్యులకు పాత బస్టాండ్ మసీద్ జాయింట్ సెక్రెటరీ ఎస్. జి.ఈనాయతుల్లా ఉచితంగా మందులతోపాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు పి .మోసిన్ ఖాన్, ఎస్.ఎం.డి. కరీం, అడ్వకేట్ ముజఫర్ అహ్మద్, డాక్టర్ ఎగ్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనమల బ్రహ్మయ్యకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు:ఈరోజు మధ్యాహ్నం ఈనమల బ్రహ్మయ్య పెద్దకర్మకు హాజరై చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన లివైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి%ద% నియోజకవర్గ ఇన్చార్జ్%ద% మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, ఈనమల మహేష్,ఈనమల చైతన్య, తదితరులు పాల్గొన్నారు.



# రాజు అదుర్స్,,,మినీ మహానాడు సూపర్ సక్సెస్

**తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు ముందు నిర్వహించే మినీ మహానాడు కార్యక్రమం రాజంపేటలో సూపర్ సక్సెస్ అయింది. రాజంపేట పార్లమెంట్ టీడీపీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ మినీ మహానాడుకు నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా తెలుగు తమ్ముళ్లు హాజరై మినీ మహానాడు కార్యక్రమాన్ని సూపర్ సక్సెస్ చేశారు. ఇన్నాళ్లు స్తబ్దుగా ఉన్న రాజంపేట టిడిపి శ్రేణులు మొదటిసారి కలిసికట్టుగా రాజు సారథ్యంలో జరిగిన కార్యక్రమంలో నూతన ఉత్సాహంతో పాల్గొని మహానాడు లో కూడా రాజంపేట టిడిపి సత్తా చూపించాలనే కసి కనిపిస్తుండడంతో ప్రస్తుతం మినీ మహానాడు పూర్తయిన తర్వాత అందరి నోటా "రాజు అదుర్స్ మినీ మహానాడు సూపర్ సక్సెస్ అనే మాట వినిపిస్తుంది.**






**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
ఈనెల 27, 28, 29న కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడు కార్యక్రమానికి ముందు నిర్వహించే మినీ మహానాడులో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు సత్తా చాటి తానేంటో నిరూపించుకున్నారు. రాజంపేట నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలను అందరిని ఒక్క తాటిపైకి తీసుకొచ్చి మినీ మహానాడులో పాల్గొని రాజంపేటలో తెలుగుదేశంలో ఒకే మాట ఒకే పార్టీ అనేలా మినీ మహానాడు నిర్వహించి, తమ సత్తా చాటి అధిష్టానానికి రాజంపేట టీడీపీ బలాన్ని నిరూపించారు. గురువారం రాజంపేట పట్టణంలోని ఏబి చంద్రారెడ్డి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమం సూపర్ సక్సెస్ అయింది. నియోజకవర్గం వ్యాప్తంగా వేలాది మంది నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవడంతో మినీ మహానాడు తో మహానాడుకు తెలుగు తమ్ముళ్లు బాటలు వేశారు. రాజంపేట నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలలోనూ పార్టీ సీనియర్ల నుండి జూనియర్ల వరకు, నాయకుల నుండి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరిని మహానాడు కు సిద్ధం చేసేందుకు మినీ మహానాడు ను రాజు సారథ్యంలో అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయడంతో ఇక మినీ మహానాడు జోష్ లో మహానాడులో రాజంపేట నియోజకవర్గం తరుపున సత్తా చాటేందుకు తెలుగు తమ్ముళ్లు సిద్ధమవుతున్నారు.

**ఎద్దుల బండి పై చమర్తి అదరహో,,,**

రాజంపేట టీడీపీ పార్లమెంట్ కార్యాలయం నుండి మినీ మహానాడు జరిగే సభా ప్రాంగణం వరకు చమర్తి జగన్మోహన్ రాజు ప్రయాణం కు అడుగడుగునా తెలుగు తమ్ముళ్లు బ్రాహ్మరథం పట్టారు. ముఖ్యంగా బెలూన్లతో పసుపు భయంగా మారి న ఎద్దుల బండి పై రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, రాజంపేట అబ్జర్వర్ దుర్గాప్రసాద్ లు సభా ప్రాంగణం వరకు చేసిన షో అధరహో అనిపించింది. తెలుగుదేశం పార్టీ జెండా పట్టుకుని తెలుగుదనం ఉట్టిపడేలా చమట్టి చేసిన ఎద్దుల బండి ప్రయాణం అసలు సిసలైన తెలుగుదేశం పార్టీ గత ఉనికిని అందరి కళ్ళ ముందు ఉంచింది. ఈ ఎద్దుల బండి ప్రయాణం చూసిన ప్రతి తెలుగు తమ్ముడు అదరహో అనేలా కార్యక్రమం చేపట్టారు.

**రాజంపేటకు అన్ని జగన్ రాజే,,,**

లిరాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు చమర్తి జగన్మోహన్ రాజు అండగా ఉంటారని, ఏ పని కావాలన్నా జగన్ రాజు దగ్గర చేయించుకోవాలని, రాజంపేటకు సంబంధించి అన్ని విషయాలలోనూ జగన్ రాజే కార్యకర్తలకు తోడునీడగా ఉంటారని రాజంపేట అబ్జర్వర్ బల్లి దుర్గ ప్రసాద్ తెలియజేశారు.మినీ మహానాడు ను భారీ విజయవంతం చేసిన నాయకులకు చేనులకు ఆయన ధన్యవాదాలు తెలియజేస్తూ జగన్ రాజు నాయకత్వంలో రాజంపేట నుండి మహానాడుకు పెద్ద ఎత్తున హాజరై సత్తా చాటాలని ఆయన సూచించారు. అధిష్టానం ఆశీస్సులు జగన్మోహన్ రాజుకు పుష్కలంగా ఉన్నాయని, పార్లమెంట్ అధ్యక్షుడిగానే కాకుండా రాజంపేట బాధ్యతలను కూడా జగన్ రాజే చూస్తారని, ఆయన సారథ్యంలో తెలుగు తమ్ముళ్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, తెలుగు తమ్ముళ్లపై ఉన్న కేసులను మహానాడులో పాల్గొనే మంత్రులు దృష్టికి తీసుకువచ్చి కచ్చితంగా తప్పుడు కేసులు ఎత్తివేసేందుకు కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.

**విద్యాబుద్ధిలే కాదు, కార్యకర్తలకు జోలికి వస్తే ఎవరికైనా బుద్ధి చెప్పేందుకు రెడీ,,,**

తనకు విద్యాబుద్ధులు చెప్పడమే కాదని, తెలుగుదేశం కార్యకర్తల జోలికి ఎవరైనా వస్తే వారికి తగిన బుద్ధి చెప్పడం కూడా తెలుసుకొని, తెలుగు తమ్ముళ్ల జోలికి ఎవ్వరు వచ్చిన ఒక అన్నగా, కుటుంబ సభ్యునిగా తాను ఎల్లప్పుడూ వారికి అండగా నిలబడతానని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.

తనకు వ్యక్తిగత ఎజెండాలు ఏమీ లేవని, తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు, బలోపేతం, కార్యకర్తలకు అండగా ఉండడం, అధిష్టానం ఆదేశాలు పాటించడం, నిరంతరం అందుబాటులో ఉండడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు. మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో కొనసాగడం, మార్గదర్శకుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడం, భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ సహకారంతో బాధ్యతలు నిర్వహించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, గతంలో తెలుగుదేశం పార్టీని విచ్ఛిన్నం చేయడానికి కొందరు నాయకులు చేసిన ప్రయత్నాలు ఫలించవని, అందరం కలిసికట్టుగా పనిచేసి మినీ మహానాడుని విజయవంతం చేసినట్లే మహానాడు ను కూడా మనకు చెప్పిన టార్గెట్ ప్రకారం రాజంపేట నియోజకవర్గం నుండి 30 వేల మందితో కదుపులో అడుగుపెట్టి చంద్రబాబు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుందామని ఆయన పిలుపునిచ్చారు. సీనియర్ నాయకుల సూచనలతో నాయకులు కార్యకర్తలు అండదండలతో అందరి సహకారంతో రాజంపేట ను అభివృద్ధి దిశగా నడిపించడమే కాకుండా, తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా తయారుచేసి, కష్టపడ్డ ప్రతి కార్యకర్త టిడిపి పార్టీలో ఉన్నందుకు అగౌరవంగా మాట్లాడుకునేలా చర్యలు చేపడతామని, వైసిపి వారికి వైసీపీ పార్టీ కంటే టిడిపి పార్టీ అంటేనే చాలా ప్రేమ అని, అందుకే ఎప్పుడు టిడిపి నామస్మరణ చేస్తూ టిడిపిని భ్రష్టు పట్టించేందుకు కొందరు ద్వారా రాజకీయ వ్యభిచారం చేస్తున్నారని, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీలో కొనసాగుతున్న ఏ నాయకుడు రాజకీయ వ్యభిచారాలకు లొంగరని, అందుకే రాజంపేట నియోజకవర్గంలోని ప్రతి నాయకునికి కార్యకర్తకు శిరస్సు వంచి నమస్కరిస్తూ కలిసి పని చేద్దాం రాజంపేటలో పసుపు జెండా ఎగరేద్దాం, చంద్రబాబు నాయుడు గారు,లోకేష్ గారు మన మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడదాం అంటూ ఆయన శ్రేణులకు సూచించారు.

ఈ మినీ మహానాడు కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ అబ్జర్వర్ దుర్గాప్రసాద్, ఆరు మండలాల అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శులు, క్లస్టర్ ఇన్చార్జులు రాజంపేట మున్సిపల్ కౌన్సిలర్లు, యూనిట్ ఇన్చార్జులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.



## మినీ మహానాడును విజయవంతం చేయండి..దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు టిడిపి కార్యాలయంలో గురువారం తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మరియు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ మరియు తంబళ్లపల్లె నియోజకవర్గం సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, బూత్ మరియు క్లస్టర్ ఇంచార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ ములకలచెరువు కే.జి.యన్ కన్వెన్షన్‌హాల్‌లో ఈ నెల24(శనివారం) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా పండగలా తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు జరుపుకునే కార్యక్రమం మినీ మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## పించాకు స్వల్పంగా వరద నీరు



సుండుపల్లి మేజర్ న్యూస్: ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు సుండుపల్లి మండలంలోని పింఛ ఆదినారాయణ ప్రాజెక్టుకు వరద నీరు స్వల్పంగా చేరుతుందని నీటిపారుదల శాఖ ఏఈ నాగేంద్ర నాయక్ తెలిపారు. ప్రస్తుతం 989.20 అడుగులు నీరు ఉందని వర్షాలు మొదట్లోనే కురుస్తుండడంతో ప్రాజెక్టు నిండే అవకాశం ఉందని ఈ ఏడాది రెండు పంటలు పుష్కలంగా తీయడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతానికి గురువారం 97 కిసక్కుల నీరు రావడం జరిగిందని ఇలా మెల్లమెల్లగా రోజు కొంచెం కొంచెం నీరు వచ్చిన తొందరలో ప్రాజెక్టు నిండేందుకు ఆస్కారం ఉందని ఆయన తెలియజేశారు.

## అంగరంగ వైభావంగా హనుమాన్ జయంతి



ములకలచెరువు,మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని పిటిఎం రోడ్డులోని ఆంజనేయ స్వామి దేవాలయం, కోనేటివారి పల్లి పంచాయతీ, ఏడుమాకు లపల్లి సమీపంలో వెలసిన ఆంజనేయస్వామి దేవాలయం, వేపూరికోట పంచాయతీ రెడ్డివారిపల్లిలో శ్రీ అవధూత ఆదినారాయణ స్వామి ఆశ్రమ ప్రాంగణంలో ప్రతిష్టించబడిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయములో వెంకట సుబ్బారెడ్డి స్వామి వారి ఆధ్వర్యంలో ఆలయ భక్త బృందంతో ఆంజనేయ స్వామికి పాలాభిషేకం, అమృతాభిషేకం, ఆకుపూజ, దండక పఠనం,మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు అత్యంత నియమనిష్టలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో చెక్కల భజన, కోలాటం వంటి వినోద కార్యక్రమాలు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ జెడ్పిటిసి కుమారుడు మారేళ్ళ చందును పరామర్శించిన వైసీపీ నాయకులు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్: రైల్వే కోడూరు: మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మారేళ్ళ రాజేశ్వరమ్మ కుమారుడు మారేళ్ళ చందు ఇటీవలే హార్ట్ బైపాస్ సర్జరీ చేసుకోగ ఈరోజు మధ్యాహ్నం స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకున్న వైఎస్ఆర్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్%ద% మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు అంతేకాకుండా ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు అన్వర్ బాషా, సర్పంచ్ శివయ్య, పట్టణ అధ్యక్షుడు సి హెచ్ రమేష్,మండల నాగేంద్ర, కరీముల్లా ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెకి మరో శుభవార్త చెప్పిన కేంద్ర ప్రభుత్వం

**- కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు పచ్చజెండా**

**- భారతీయ జనతా పార్టీ నాయకుల హర్షం**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణానికి మరో వరం ప్రకటించింది.ప్రధానిమంత్రి నరేంద్ర మోదీ 2022లో మదనపల్లెకు కేంద్రీయ విద్యాలయ మంజూరు చేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు కేంద్రీయ విద్యాలయ ప్రారంభించటకు కేంద్రియ విద్యాలయం సంఘటన్ కేంద్ర కార్యాలయం బృందం గురువారం మదనపల్లి సందర్శించింది.డిప్యూటీ కమిషనర్ మంజునాథ్,అసిస్టెంట్ కమిషనర్ అనురాధ నేతృత్వంలోని బృందం సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్,తహసీల్దార్ మరియు ఇతర జిల్లా అధికారులను కలిశారు.ముందుగా సబ్ కలెక్టర్ స్థానిక గిరిజన నివాస పాఠశాల భవనంలో ఈ విద్యా సంవత్సరానికి తరగతులు ప్రారంభించడానికి అవసరమైన అన్ని అనుమతులను అందజేశారు. 2025-26 విద్యార్థుల ప్రవేశ ప్రక్రియను త్వరలో పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తామని కేవీ బృందం ధృవీకరించారు.తరువాత శాశ్వత పాఠశాల భవన నిర్మాణ కోసం వలసపల్లి గ్రామం వద్ద మదనపల్లి-పుంగనూరు రహదారిపై ఉన్న నవోదయ పాఠశాల ఎదురుగా ఉన్న 6.09 ఎకరాల భూమిని పరిశీలించి ఖరారు చేశారు.సబ్ కలెక్టర్ మరియు తహసీల్దార్ ధనుంజయులు సమక్షంలో ఈ భూమిని కేంద్రీయ విద్యాలయకు ప్రభుత్వం అప్పగించారు.త్వరలో శాశ్వత భవన నిర్మాణం పనులు ప్రారంభిస్తామని మంజునాథ్ వ్యక్తం చేశారు.ఇక్కడ ఉన్నత ప్రమాణాలతో పాటు ప్రాథమిక శిక్ష అందించడమే కాకుండా క్రీడలు మరియు విలువలతో కూడిన విద్య బోధిస్తు దేశానికి మంచి పౌరులు అదిస్తామని తెలిపారు.కేంద్రీయ విద్యాలయ విషయం పై మనకు సహాయం అందించిన మన బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి,అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్,రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వం గిరిజనులకు సంక్షేమ పథకాలు ఇచ్చి ఆదుకోవాలి



కేవి పల్లి మేజర్ న్యూస్: కె.వి.పల్లి మండలంలో గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఇచ్చి వారిని అన్ని రంగాలలో ఆర్థికంగా ఎదిగే దానికి దోహదపడాలని సిపిఐ పీలేరు నియోజవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ అన్నారు గురువారం ఆయన కెవిపల్లి మండలం కలికిరి వాండ్లపల్లి లో ఉన్నటువంటి గిరిజనులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టిన వాటిని అమలు చేయాల్సిన అధికారులు వాటిని విస్మరించి గిరిజనులను ఇబ్బందులు పెట్టే పరిస్థితి ఉందన్నారు ఎస్టి ఎరుకుల కులాలకు సంబంధించిన వాళ్ళు చేతివృత్తులపై ఆధారపడి బ్రతుకుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు వారికి డ్వాక్రా, వెలుగు సంఘాల ద్వారా రుణాలు ఇచ్చి వారిని ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం సహకరించాలన్నారు వారికి ఉపాధి కోసం జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పనులు కల్పించాలన్నారు అలా పనులు కల్పించకోవడం వల్ల వారి జీవితాలు చాలా దౌర్భాగ్య పరిస్థితి లో ఉన్నాయన్నారు వారికి పక్కా గృహాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కూడా ఇక్కడ ఉంది అన్నారు ఈ సమస్యలన్నీ ప్రభుత్వం పరిష్కరించాలని వారు కోరారు ఏం నేపథ్యంలోనే ఈనెల 31వ తేదీ జరిగే అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధి సదస్సును జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గిరిజన కుటుంబాల సంబంధించిన నాయకులు చంగయ్య దొర,, సుమిత్ర, సౌజన్య రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేకోడూరులో ఘనంగా హనుమాన్ జయంతి





రైల్వేకోడూరు మేజర్ న్యూస్: హనుమాన్ జయంతి సందర్భంగా ఈరోజు ఉదయం పట్టణంలోని ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం నందు స్వామీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నిర్వహిస్తునటువంటి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డించి అనంతరం నియోజకవర్గ ప్రజలందరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియచేసిన లివైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, సర్పంచ్ శివయ్య, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్,మండల నాగేంద్ర, వేణుగోపాల్ రెడ్డి, అంజిరెడ్డి,కరీముల్లా, ఆజాద్ పాల్గొన్నారు.

## కె.బుడుగుంటపల్లిలో...

అన్నమయ్య జిల్లా కోడూరు మండలం కె బుడుగుంటపల్లి గ్రామం లోని అభయ ఆంజనేయస్వామి దేవాలయం లో హనుమజ్జంతి సందర్భంగా గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యములో ఆంజనేయ స్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం, గంధాభిషేకం, భస్మాభిషేకం, సువర్ణాభిషేకం, ఆకుపూజ కార్యక్రమం అత్యంతవైభవంగా జరిగినది. ఈ కార్యక్రమానికి కొమ్మూరు రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు అన్నదానం జరిపించారు. ఉప్పుతోళ్ళ శేఖర్ కుటుంబ సభ్యులు హనుమ ఉత్సవ మూర్తికి అభిషేకం, మరియు బందారు మధు కుటుంబసభ్యులు స్వామివారికి అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమము ఆలయ ధర్మకర్త, పూజారి అదునుకోట నరసింహస్వామి ఆధ్వర్యములో అత్యంత వైభవంగా జరిగినది. ఈ పూజ కార్యక్రమములో అదునుకోట మోహనమ్మ, మంకు రమణ, వల్లేపు వాసు, జలదంకి సోమేశ్వం ప్రసాద్, సుగవాసి మల్లికార్జున, నర్సయ్య, బాలిరెడ్డి మొదలగు భజనభక్తులు పాల్గొన్నారు.

## సుండుపల్లిలో....

సుండుపల్లి మేజర్ న్యూస్: హనుమాన్ జయంతి సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించారు అలాగే రాయవరం గుట్టకాడ బలిజపల్లి తిరుణాల ఉత్సవాల్లో భాగంగా అభిషేకములతోపాటు హోమం పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు మండల కేంద్రానికి సమీపంలోని బైరాగుట్ట వద్ద ఉన్న ఆంజనేయస్వామి తిమ్మసముద్రం వద్ద వున్న ప్రసన్న ఆంజనేయస్వామి పించా ప్రాజెక్టు కట్టపై వెలసి ఉన్న ఆంజనేయస్వామి ఆలయాలతో పాటు గ్రామాలలో వెలసి ఉన్న ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకంలో నిర్వహించారు స్వామివారికి అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించారు రాయవరం గ్రామ పడమటి భాగానవలసి ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో తిరుణాల ఉత్సవాల సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు అలాగే గుట్ట కాడ బలిజపల్లి లో స్వామివారికి పూజలు అనంతరం ఉపవాసాలతో మొక్కుబడులు చెల్లించుకున్నారు మండల వ్యాప్తంగా ఉన్న ఆంజనేయస్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు.



# హాస్టల్స్,పీజీ నిర్వాహకులు విద్యార్థుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

– మెరుగైన వసతులు కల్పించాలి – మిట్స్ కళాశాలలో అవగాహన కార్యక్రమం






**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు స్థానిక అంగళ్లులో నిర్వహిస్తున్న హాస్టల్ యాజమాన్యాలు మరియు వార్డన్లతో గురువారం కళాశాల ప్రాంగణంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మదనపల్లె రురల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారా యణ,సబ్ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ హాస్టళ్లలో సురక్షితమైన మరియు క్రమశిక్షణా వాతావరణాన్ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. వార్డెన్లు అప్రమత్తంగా ఉండాలని మరియు విద్యార్థుల కోసం క్రమం తప్పకుండా భద్రతా ఆడిట్‌లు మరియు ఫిర్యాదుల పరిష్కార విధానాలను అమలు చేయాలని సూచించారు. హాస్టళ్లు విద్యార్థులకు ముఖ్యంగా కుటుంబాలకు దూరంగా ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు రెండవ ఇళ్లులాగా ఉండాలని,హాస్టల్ వాతావరణాల భద్రత మరియు క్రమశిక్షణను నిర్ధారించడం కేవలం దినచర్యకు సంబంధించిన విషయం మాత్రమే కాదని,ఇది విద్యార్థుల శ్రేయస్సు మరియు విద్యావిజయాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేసే బాధ్యతని,ఇది మరువకూడదన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు సురక్షితమైన జీవన వాతావరణాలను నిర్మించడంలో విద్యాసంస్థలకు మద్దతు ఇవ్వడంలో స్థానిక పోలీసు శాఖ యొక్క నిబద్ధతను ఆయన చెప్పారు. హాస్టల్ నిర్వాహకులు ప్రతి విద్యార్థి యొక్క వివరాలను మరియు వారి కుటుంబ వివరాలను హాస్టల్ లో పొందుపరుచుకోవాలన్నారు. హాస్టళ్లలో క్రమాన్ని నిర్వహించడానికి క్రమం తప్పకుండా హాజరు పర్యవేక్షణ,అత్యవసర ప్రతిస్పందన ప్రణాళిక,సరైన లైటింగ్ మరియు నిఘా వ్యవస్థలు మరియు ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలు వంటి కీలక చర్యలు చాలా అవసరమన్నారు. తక్షణమే వార్డెన్లు సహాయక సిబ్బంది ఉండటం హాస్టల్ నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందన్నారు. అంతేకాకుండా, విద్యార్థులు, వార్డెన్లు చట్ట అమలు అధికారుల మధ్య ఇంటరాక్టివ్ సెషన్‌లు నమ్మకం మరియు అవగాహనను పెంపొందిస్తాయి. భద్రతా ప్రోటోకాల్‌లు,ర్యాగింగ్ నిరోధక విధానాలు మరియు సైబర్ అవగాహన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం నేటి సందర్భంలో కూడా అంతే ముఖ్యమైందన్నారు. ఆర్ఆర్ఆర్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్ మాట్లాడుతూ విద్యార్థులు పరిరక్షణ మరియు భద్రతపై ప్రతి ఒక్కరు భాద్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమాల్ బాషా,ఇంటెర్నేషన్ సెల్ సీనియర్ మేనేజర్ యూ. విజయ లక్ష్మి,పీఆర్ఓ మారుతీ ప్రసాద్,రియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## కటికంవారిపల్లిలో ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో జనసేన సభ్యత్వనమోదు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం కటికవారిపల్లి గ్రామంలో గురువారం జనసేనపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించింది. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ హాజరయ్యారు. ఆయనసమక్షంలో 137మంది జన సైనికులు, వీర మహిళలు పార్టీలో చేరి సభ్యత్వం తీసుకున్నారు. జనసేన రాష్ట్ర నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, కటికం నాగేంద్ర, జోగిమణి, పగటాలసోదరులు చంద్ర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెకి మరో శుభవార్త చెప్పిన కేంద్ర ప్రభుత్వం

– కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు పచ్చజెండా – భారతీయ జనతా పార్టీ నాయకుల హర్షం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణానికి మరో వరం ప్రకటించింది. ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ 2022లో మదనపల్లెకు కేంద్రీయ విద్యాలయ మంజూరు చేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు కేంద్రీయ విద్యాలయ ప్రారంభించుటకు కేంద్రియ విద్యాలయం సంఘటన్ కేంద్ర కార్యాలయం బృందం గురువారం మదనపల్లి సందర్శించింది. డిప్యూటీ కమిషనర్ మంజునాథ్,అసిస్టెంట్ కమిషనర్ అనురాధ నేతృత్వంలోని బృందం సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్,తహసీల్ధార్ మరియు ఇతర జిల్లా అధికారులను కలిశారు. ముందుగా సబ్ కలెక్టర్ స్థానిక గిరిజన నివాస పాఠశాల భవనంలో ఈ విద్యా సంవత్సరానికి తరగతులు ప్రారంభించడానికి అవసరమైన అన్ని అనుమతులను అందజేశారు. 2025-26 విద్యార్థుల ప్రవేశ ప్రక్రియను త్వరలో పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తామని కేవీ బృందం ధృవీకరించారు. తరువాత శాశ్వత పాఠశాల భవన నిర్మాణ కోసం వలసపల్లి గ్రామం వద్ద మదనపల్లి-పుంగనూరు రహదారిపై ఉన్న నవోదయ పాఠశాల ఎదురుగా ఉన్న 6.09 ఎకరాల భూమిని పరిశీలించి ఖరారు చేశారు. సబ్ కలెక్టర్ తహసీల్ధార్ ధనుంజయులు సమక్షంలో ఈ భూమిని కేంద్రీయ విద్యాలయకు ప్రభుత్వం అప్పగించారు. త్వరలో శాశ్వత భవన నిర్మాణం పనులు ప్రారంభిస్తామని మంజునాథ్ వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్నత ప్రమాణాలతో పాటు ప్రాథమిక శిక్ష అందించడమే కాకుండా క్రీడలు మరియు విలువలతో కూడిన విద్య బోధిస్తు దేశానికి మంచి పౌరులు అదిస్తామని తెలిపారు. కేంద్రీయ విద్యాలయ విషయం పై మనకు సహాయం అందించిన మన బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి,అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్,రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## వైబియన్ పల్లెలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేటలోని వైబియన్ పల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ వినాయక అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు ఆకు పూజ వడమాల పూజ నిర్వహించడం జరిగింది. గ్రామంలోని మహిళలందరూ 108 సార్లు హనుమాన్ చాలీసా వేకు జామున్ నుంచి సామూహికంగా పట్టించడం జరిగింది. ఆలయ పూజారులు అప్పలాచారి శేషాద్రి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పూజల నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. భక్తులందరికీ ఉదయం అల్పాహారం వితరణ చేయడం జరిగింది ఆలయ ధర్మకర్త పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ శ్రీరాముడి ఆదరాభిమానాలు పొందిన వారు,సీతమ్మ జాడ కోసం అణువణువూ వెతికిన వారు,ఎందరో రాక్షసులను వధించిన యోధుడు,చూసి రమ్మంటే కాల్చి వచ్చిన ధీరుడు,నాడు రామసేతును నిర్మించి లోక కల్యాణం కోసం పాటుపడి, నేడు ధర్మసేతు నిర్మాణానికి స్ఫూర్తిగా నిలుస్తున్న ఆ ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా హిందూ బంధువులకు శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌నగర్‌లో గంగమ్మతల్లి జాతరలో పాల్గొన్న ప్రముఖులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని అంబేద్కర్ నగర్ లో గురువారం గంగమ్మ జాతర ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు మాజీ ఎమ్మెల్యే కే శ్రీనివాసులు ఉప మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి లు పాల్గొని అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులతో గ్రామ సమస్యల పట్ల వారు చర్చించుకున్నారు. ముఖ్యంగా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎలా ఉన్నాయని వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాజగోపాల్ సుబ్బారావు రమణ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## రేపు శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి తిరుణాల మహోత్సవం



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం సానిపాయి చిన్న గొల్లపల్లి క్రాస్ మర్రిచెట్టు దగ్గర వెలిసి ఉన్న ఆంజనేయ స్వామి తిరుణాల స్వస్తిశ్రీ విశ్వ సునామ సంవత్సరం శనివారం అత్యంత వైభవంగా జరుగుతుందని చిన్న గొల్లపల్లి సర్పంచ్ రామా జయచంద్ర తెలిపారు. తిరుణాల మహోత్సవము శనివారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు అభిషేకము అలంకరణ విశేష పూజలు మంగళ హారతులు తీర్థప్రసాదాలు ఉంటాయని మధ్యాహ్నం నుండి అన్నప్రసాద కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అలాగే తిరుణాలకు ముఖ్యఅతిథిలుగా రాజంపేట ఎమ్మెల్యే శ్రీ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, గాలివీటి విజయ సాగర్ రెడ్డి (మదన్ రెడ్డి), యర్రపు రెడ్డి అజయ్ రెడ్డి, యర్రపు రెడ్డిఆరంరెడ్డిలుహాజరవుతారని తెలి యజేశారు. చిన్నగొల్లపల్లి సానిపాయి, చుట్టుపక్క గ్రామాల ప్రజలు శ్రీ ఆంజనేయ స్వామి తిరుణాల సందర్భంగా చేయు అన్నప్రసాద కార్యక్ర మానికి హాజరయ్యి ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొందాలని తెలిపారు

# చమర్తి ఆధ్వర్యంలో రాజంపేటలో జరిగిన మినీ మహానాడు దృశ్యాలు





















# అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని ప్రసన్న శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి ప్రక్కన ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం హనుమ జయంతిని పురస్కరించుకొని తెల్లవారుజాము నుండి సుప్రభాత సేవ ఐదు గంటలకు భక్తాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం తదుపరి స్వామివారికి అలంకరణ ఉదయం ఏడు గంటలకు అర్చన ఎనిమిది గంటలకు తీర్థప్రసాదములు వినియోగం 12 గంటలకు అన్నప్రసాద వితరణ జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా అభయ ఆంజనేయ స్వామిగుడినిపూర్తిగాఅలంకరింపజేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా స్వామివారి సేవలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను పంచి పెట్టినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# ఎం.మోనిక రెడ్డి పుట్టినరోజు వేళ వెలుగు సంస్థలో అన్నదానం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల వృద్ధాశ్రమం నందు అమెరికాలో సాఫ్ట్ వేర్ ఇంజనీరుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ తన పుట్టినరోజు వేడుకలను ప్రతి సంవత్సరం దివ్యాంగుల వృద్ధుల మధ్యజరుపుకోవడం తనకెంతో సంతోషంగా ఉంటుందనే ఉద్దేశంతో తల్లిదం డ్రులు ఓల్డ్ ఏజ్‌హోమ్‌సూపరింటెండెంట్ యం. ఉదయ్ కుమార్ రెడ్డి,వెలుగు ఇ.సి మెంబర్ యం. సుజాత,వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి కుమార్తె,సందీప్ రెడ్డి సతీమణి యం.మోనిక రెడ్డి పుట్టినరోజు వేడుక సందర్భంగా గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వెలుగుసిబ్బంది,దివ్యాంగులు,వృద్ధులు మోనిక రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు యం.ఉదయ్‌కుమార్ రెడ్డి యం. సుజాత, యం.ఉదయ్ మోహన్ రెడ్డి,ఆర్.భాగ్యలక్ష్మి, సోదరుడు యం.ఉదయ్ కార్తికేయ రెడ్డి, సోదరి యం.నేహా రెడ్డి,కుటుంబ సభ్యులు, వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి,వెలుగు సిబ్బంది,దివ్యాంగులు,వృద్ధులు పాల్గొన్నారు.

# రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డితో కోడూరు నాయకులు మంతనాలు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో రైల్వేకోడూరు నాయకులు ఉపసర్పంచ్ తోట శివ సాయి మైనార్టీ నాయకులు రవూఫ్ ఆర్య వైశ్య నాయకులు గునిశెట్టి రమేష్ తదితరులు రాజకీయ మంతనాలతో చర్చించుకున్నట్లు తెలిసింది. ఇటీవల కాలంలో ఎన్నికలైన తర్వాత రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డితో రైల్వేకోడూరు సంబంధించిన పలు రాజకీయ అంశాలను చర్చించినట్లు తెలిసింది. ముఖ్యంగా రైల్వే కోడూరు లోని పలు పార్టీ క్రియాశీలక సమస్యలపై చర్చించినట్లు తెలిసింది.



# ఘనంగా ప్రసన్నాంజనేయ స్వామి జయంతి వేడుకలు



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం లోని నాగిరెడ్డీ పల్లి మేజర్ పంచాయతీ లోగల ఆరవపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నందు హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున ఆంజనేయ స్వామికి అభిషేకం తో మెదలైనపూజలు తమలపాకు లతో స్వామిని అలకరించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మండలం లోని నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో రావడం జరిగింది. స్వామికి మహిళా భక్తులు చేత ఆలయ అర్చకులు కుంకుమ అర్చన నిర్వహించారు. అనంతరంపూజలో పాల్గొన్న భక్తులకు స్వామి వారి ఆంజనేయ ముద్రికలను ఇవ్వడం జరిగింది. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అందులో ప్రజలు, భక్తుల భారీసంఖ్యలో వచ్చారు. సాయం కాలం గ్రామంలోని పుర విధులగుండాఉత్సవ మూర్తి తో గ్రామోత్సవం ఏర్పాటు చేశారు. ఇందులో మేళతాళాలు, కోలాటాల , భారీగా బాణాసంచా ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుర్రా మణి, సుధ స్వామి, నాగేశ్వర రావు, రెడ్డి, బాలాంజనేయులు, సభ్యులు , ప్రజలు, భక్తులు, పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



**పీలేరు మేజర్ న్యూస్ :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పీలేరు పట్టణం పాత బస్టాండ్‌లోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఉదయాత్ పూర్వమే అంజనేయ స్వామి విగ్రహ ప్రతిమకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. ఇక్కడికి విచ్చేసిన భక్తాదులకు ఆలయ నిర్వహణ తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలు కాలం నుండి ఇక్కడ పురాతన ఆంజనేయస్వామి ఆలయం ఉండేదని ఆలయంలోనే ఆంజనేయస్వామి నిత్య పూజలు అందుకుంటూ స్వామివారిని నమ్మి కొలిచిన భక్తులకు అభయ హస్తం ఇస్తూ భక్తుల మొక్కులు తీరుస్తున్నారని కావున ఈ ఆలయం నూతన హంగులతో పునర్నిర్మాణం చేయాలన్న దృఢ ఆలయ నూతన నిర్మాణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని దీనికి పీలేరుపట్టణప్రజలుప్రతిఒక్కరుచేయూతనిచ్చి నూతన గుడి నిర్మాణానికి భాగస్వాములు కావాలని తెలిపారు. అదే విధంగా 23వ తేదీ శుక్రవారం ఉదయం ఆంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలతో పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తిని ప్రత్యేక వాహనంపైమంగళ వాయిద్యాలు, కోలాటాలు చెక్కల భజనల నడుమ పీలేరుపట్టణపురవీదులలోవిహరిస్తారని ఆంజనేయస్వామి దర్శించుకుని తరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగభూషణం, దినకర, తులసి కృష్ణ, సుదర్శన్ రెడ్డి, యోగానంద రెడ్డి,కృపా, శివ, జగన్మోహన్, శివ, బాబు, రమేష్ , పామిడి నాగరాజ, శ్రీనివాసులుఆలయ అర్చకులు రాజు స్వామితదితరులు పాల్గొన్నారు..

# నమ్మకానికి ప్రతిరూపం,అత్యంత శక్తివంతుడు ఆంజనేయుడు

– వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ – కాట్లాటపల్లి రోడ్డు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** హనుమంతుడు బలం,ధైర్యం, భక్తి,నమ్మకానికి పెట్టింది పేరుగా వీరత్వం పరాక్రమానికి ప్రతీకగా, కార్యసాధనకు ప్రతిరూపంగా పూజలందుకుంటున్నాడని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.గురువారం హను మాన్ జయంతి సందర్భంగా మదనపల్లె టౌన్ కాట్లటపల్లి రోడ్డులోనిఆంజనేయస్వామిఆలయంలోహనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన్నారు.స్థానిక వైసిపి నాయ కులు, ఆలయ కమిటీ వారు సాదరస్వాగతం పలికారు.స్వామి వారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించిన,తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జరిగిన అన్నదానకార్యక్రమంలోపాల్గొనిఅన్నవితరణగావించారు. ఈ సందర్భంగానిస్సార్‌అహమ్మద్‌మాట్లాడుతూహనుమాన్ జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. హనుమంతుని గొప్పతనాన్ని వివరించారు.హనుమంతుడు శ్రీరాముడి పట్ల అంతులేని భక్తితో వుండటం,సీతను రక్షించేందుకు చేసే ప్రతి పని వీరత్వానికి నిదర్శనం అన్నారు.హనుమంతుడు నమ్మకం పట్టుదల ద్వారా అసాధ్యమైన పనులను కూడా సాధించాడని ఇది అతని వీరత్వానికి ఒక ముఖ్యమైన లక్షణమన్నారు. హనుమంతుడు తన బలం,ధైర్యాన్ని తన వివేకంతో సమతుల్యం చేసి గొప్ప విజయం సాధించాడని కొని యాడారు.సేవకు నిలువెత్తు సాక్ష్యం హనుమంతుడు అని రామాయణ ఘట్టంలో హనుమంతుడి సేవ అమోఘమని,రాముడిని గుండెలో పెట్లుకున్న అపర భక్తుడుగానేటికికిర్తీంచబడటంజరుగుతోందని,హనుమంతుడి ధైర్యవీరత్వం, మాన వత్వం, బలం, జ్ఞానం,భక్తి వంటి లక్షణాలు అందరూ ఆచరిం చదగి నవిగా పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్లు వెంకట శివ, ఎన్.వి.రమణ,శారదారెడ్డి,వైసిపి నాయకులు అనిల్, లక్ష్మీ నారాయణ, నాగమణి, బండి మనోహర్, చిన్న,చరణ్,మహేష్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,యూనస్,శ్రీకాంత్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్రతో పరవశించిన మదనపల్లె ప్రజలు



– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి హర్షం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : హనుమాన్ శోభాయాత్రతో హిందూ బాంధవులు సత్తాచాటడం హర్షణీయమని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పేర్కొన్నారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం మదనపల్లి పట్టణంలో హనుమాన్ శోభాయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ యాత్రకు హాజరైన పసుపులేటి చలపతి మాట్లాడుతూ పరమపవిత్రమైన హనుమాన్ జయంతి రోజున శోభాయాత్ర నిర్వహించడం శుభసూచకమన్నారు. యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కాషాయ రిబ్బన్లు ధరించి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేయడం హైందవ శక్తికి నిదర్శనమన్నారు.శ్రీరాముడు చూపిన ధర్మమార్గాన్ని హిందువులందరూ పాటిస్తూ ముందుకు సాగాలన్నారు.అపారమైన భక్తితో శ్రీరాముడి మనసు గెలిచిన ఆంజనేయుడి స్ఫూర్తితో హిందువులంతా భక్తిమార్గంలో పయనించాలన్నారు.యువత పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని,ఈ శోభాయాత్రతో మదనపల్లి పట్టణ పురవీధులు జైశ్రీరామ్ నినాదంతో మార్మోగాయని వెల్లడించారు.ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇంతటి బృహత్తర కార్యక్రమంలో తాను భాగస్వామిని కావడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల గ్రానైట్స్ అధినేత వరదారెడ్డి నారద రెడ్డి,ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి టి.కృష్ణప్ప నాయుడు,కాపు సంఘం రాష్ట్ర నాయకులు ఆంజనేయ ప్రసాద్,పెద్ద సంఖ్యలో హిందువులు పాల్గొన్నారు.

# అంజన్న సేవలో పోటెత్తిన భక్తులు

వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు – ఘనంగా అన్న ప్రసాదాలు ఏర్పాటు



**సిద్ధవటం మేజర్‌న్యూస్** : హనుమాన్ జయంతి వేడుకల్లో అంజన్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు మండలంలోని కమ్మ పాలెం, లింగంపల్లి, భాకరాపేట ,కనుముల్లోపల్లె, గ్రామాల్లో వెలసిన ఆంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం హనుమాన్ జయంతి పండుగ సందర్భంగా ఉదయం, పంచామృత అభిషేకము, గణపతి నవగ్రహ రుద్ర హెూమం, పూర్ణాహుతి మంగళ హారతి పూజలు అనంతరం, 11, గంటల నుండి ఆలయ ప్రాంగణంలో గ్రామోత్సవం ప్రత్యేక కోలాటాల భజనలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు లక్ష్మయ్య, ఆయా గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రేషన్ డీలర్లు15 వరకు సరుకులు పంపిణీ చేయండి

తహసిల్దార్లు ప్రదీప్, హరికుమార్



**ములకలచెరువు , మేజర్‌న్యూస్ :** ములకలచెరువు, తంబళ్లపల్లె మండలా ల్లో ప్రభుత్వం నిత్యవసర సరుకులు ఇంటింటా పంపిణీ చేసే వాహనాలు రద్దు చేసిందని కాన ప్రజలకు ఇబ్బంది లేకుండా వచ్చే నెల నుండి స్టోర్ డీలర్లు నిత్యావసర సరుకులు ప్రతినెల 15వ తేదీ వరకు అందుబాటులో ఉండి కచ్చితంగా పంపిణీ చేయాలని తహసిల్దార్ ప్రదీప్, హరికుమార్ లు ఆదేశించారు. గురువారం రేషన్ డీలర్లతో తహసిల్దార్లు సమీక్ష జరిపి నిత్యవసర సరుకుల పంపిణీలో సకాలంలో డీడీలు చెల్లించి లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. నిత్యవసర సరుకులు తూకాలలో వ్యత్యాసం లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. ఈ సమీక్షలో డిటిలు మండలంలోని రేషన్ డీలర్లు, అధికారులు పాల్గొన్నారు.




# సర్వమంగళ ఆంజనేయస్వామి సన్నిధిలో జయచంద్ర రెడ్డి



**కురబలకోట, మేజర్‌న్యూస్** : కురబలకోట మండలంలోని అంగళ్లు సమీపం గౌనివారిపల్లి వద్ద వెలసిన శ్రీ సర్వమంగళ ఆంజనేయస్వామి ఆలయములో బుధవారం హనుమాన్ జయంతి సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి స్వామివారి సన్నిధిలో ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు,కూటమి నాయకులు మస్తాన్ రెడ్డి,వై జి సురేంద్ర యాదవ్, మార్కిరి .ఆంజనేయ రెడ్డి, దాదంలోకనాథరెడ్డి,మాజీవైస్ఎంపీపీకే నరసింహారెడ్డి, రమణప్ప, ఆనందరెడ్డి.,తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి, ఓటికొండ రెడ్డి శేఖర్,పూస మోహన్ రెడ్డి,తుమ్మ చెట్లపల్లి సూరిపాల్గొన్నారు.

# తడి చెత్తను పొడి చెత్తను ఇంటి దగ్గరే వేరుచేసి ఇవ్వాలి

– బీసీ సోషల్ వెల్ఫేర్ డిస్టిక్ ఆఫీసర్ సురేష్ బాబు




**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ డిస్టిక్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అయిన సురేష్ బాబు సుండుపల్లి మండలంలోనిసుండుపల్లి,బాగంపల్లి, ముడంపాడు, పెద్దనేని కాలవ గ్రామ పంచాయతీ లోనిఈడిగపల్లి ను సందర్శించి చెత్త సేకరణ గురించి అలాగే తడి చెత్త పొడి చెత్త ఇంటి దగ్గరే వేరుచేసి ఇవ్వాలని గ్రామ స్తులకు తెలిపారు. అనంతరం ఎస్ డబ్ల్యూ పిసిలను సందర్శించివాటిపనితీరునుఅడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎస్ సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శులు రామ్మోహన్, ఆనంద్,శ్రీనాథ్ రెడ్డి, పాల్గుణ ,వంశీ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.66 లక్షల నగదు స్వాహా కేసులో ముగ్గురికి రిమాండ్

– ములకలచెరువు సీఐ లక్ష్మన్న వెల్లడి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణం ముత్తూట్ ఫైనాన్స్ నందు బంగారు విడిపించడానికి వచ్చిన కస్టమర్ల నుండి డబ్బులు తీసుకుని సంస్థకు చెల్లించకుండా తమ సొంత అవసరాలకు కొందరు సిబ్బంది వాడుకున్నారు.ఈ విషయంపై ముత్తూట్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసి ంది.నిందితులు మేనేజర్ ఇమ్రాన్, హరీష్, హరికృష్ణ నాయుడుపై పలు సెక్షన్ల కింద బి. కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం మధ్యాహ్నం హార్సిలీహిల్స్ క్రాస్‌సమీపంలోఅదుపులోకితీసుకొని రిమాం డుకు ములకలచెరువు సీ.ఐ లక్ష్మన్న తరలిం చారు.నిందితుల దగ్గర నుండి స్వాహా చేసిన నగదును స్వాధీనం చేసుకుం టామని తెలిపారు.ఇంత జరిగినా మీడియాకి పోలీ సులుసమాచారంఇవ్వకపోవడం శోచనీయం.

# వైసీపీ నియోజకవర్గ మహిళ ఇంచార్జ్ ఇసుకపాటి నారాయణమ్మ



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు నియోజకవర్గంలో నా మీద నమ్మకం ఉంచి నియోజకవర్గ వైసిపి మహిళా ఇన్చార్జ ఇసుక పాటి నారాయణమ్మకు అవకాశం కల్పించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, రాజం పేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డికి, వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులుకి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.నామీద పెట్టిన నమ్మకానికి నియోజకవర్గంలో వైసిపి మహిళలకు ఎలాంటి అన్యాయం జరిగిన నేను ముందుండి వాళ్ళకి పూర్తి న్యాయం చేస్తానని తెలియజేస్తున్నాను.

# ప్రపంచంలో రక్తదానానికి మించిన విలువైన సహాయం ఏదీ లేదు

డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** రాత్రి12:30గంటలసమయంలో అన్నమయ్య జిల్లాకలకడ ప్రక్కన బాటవారిపల్లె కి చెందిన ఓ ప్రవైట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఆశలతా అనే స్త్రీకి రక్తం రక్తము అవసరం అని పేషంట్ కుటుంబ సభ్యులు బ్లడ్ మోటీవేటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ ని సంప్రదించగా హేమంత్ అనే యువకుడు చే వెంటనే స్పందించి దీప బ్లడ్ బ్యాంక్‌కి నందు రక్తముదానము చేయించిన హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ జన వికాస్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు నేషనల్ బ్లడ్ ప్రమోటర్ బ్లడ్ మోటివేటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ కమిటి సభ్యులుఅబుజర్, సమీర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.మేము పిలవగానే వచ్చివెను వెంటనె స్వచ్ఛంద ముగా రక్తదానము చేసిన రియల్ హీరో హేమంత్‌కి హృదయపూర్వక ధన్యవాదాలుతెలిపారు.



# గ్రామాల్లో ఎరువు తయారీ పై దృష్టి సారించండి : స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని డంపింగ్ యార్డ్(చెత్త సేకరణ కేంద్రం) ఆదర్శవంతంగా తీర్చిదిద్దారని తంబళ్లపల్లెనియోజకవర్గస్పెషల్‌ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి కొనియాడారు. గురువారం ఆయన ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తో కలిసిడంపింగ్ యార్డ్ ను పరిశీలించి అందులో వర్మీ కంపోస్ట్ విధానం, మొక్కల పెంపకం, తడి, పొడి చెత్త విభజన నిర్వహణపై ఎంపీడీవో తో పాటు కార్యదర్శి రామకృష్ణ గ్రీన్ అంబాసిడర్లను ప్రశంసించారు. ప్రతి డంపింగ్ యార్డ్ తంబళ్లపల్లె యార్డును ఆదర్శంగా తీసుకొని ఎరువు తయారీ తోపాటు పారిశుధ్యం మెరుగుపై దృష్టి సారించాల న్నారు. అనంతరం తంబళ్లపల్లె పురవీధుల్లో ఇంటింటికి తిరిగి పారిశుధ్యం నిర్వహణ, చెత్త సేకరణ పై ఆరాతీసి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోనిప్రతికార్యదర్శిచెత్త నుండి ఎరువు తయారీ పై దృష్టి సారించి గ్రామాలలోనితడిపొడిచెత్తసేకరణపైగ్రీన్‌అంబాసిడర్లు సహ కరించాలన్నారు.ఆయనవెంటకార్యదర్శిరామకృష్ణ, జనసేన మండల నాయకుడు ఎద్దుల నరసింహులు, భాస్కర, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.



# టిడిపి కార్యకర్తలకు అసలైన పసుపు పండుగ మహానాడు

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి – మదనపల్లిలో అట్టహాసంగా మినీ మహానాడు వేడుకలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కడపలో ఈనెల 27,28,29 తేదీలలో జరుగనున్న మహానాడు వేడుకలకు సన్నాహకంగా మినీ మహానాడు వేడుకలు గురువారం మదనపల్లి పట్టణం స్థానిక పారడైజ్ ఫంక్షన్ హాల్ నందు కన్నుల పండుగ నిర్వహించారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు నియోజక వర్గం లోని నలుమూలాల నుండి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి మినీ మహానాడు వేడుకలలో సందడి చేశారు.మినీ మహానాడు వేడుకలలో బీసీ సోదరులు తెలుగుదేశం తమదేనంటూ విజయంలో పాలుపంచు కున్నారు. పట్టణ పురవీధులు పసుపు తోరణాలతో,మినీ మహానాడు బ్యానర్లతో పసుపు మయంగా మారింది.ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ వేదిక వద్దకు తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, టిడిపి నియోజకవర్గం సమన్వయకర్త మార్పూరి సుధాకర్ నాయుడు,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,మైనార్టీ నాయకులు ఎస్.ఏ.మస్తాన్, ఎస్.ఎం.రఫీ,నాగూర్ వలి (షో ఆఫ్ శీనా), ఎస్.ఆర్. షంషీర్,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నీలకంఠ,మోడం సిద్ధప్ప,జంగాల వెంకటరమణ, గంగారపు రామూర్తి నాయుడు,పచ్చిపాల రామకృష్ణ ఆచారి,బీదం గురునాథ్ యాదవ్,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పోతబోలు సుధాకర్,రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్,ముసలికుంట నాగయ్యలు మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో గత 15 సంవత్సరాలుగా పాలిస్తున్న ఇతర పార్టీలను తరిమి కొట్టి తెలుగుదేశం జెండా ఎగరేసిన ఘనత మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాషాదని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ పెద్దలు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన స్పూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న పాలన భారతదేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. అభివృద్ధికి మారుపేరు,క్రమశిక్షణకు మరో పేరు రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తూ సుభిక్షమైన పాలన అందిస్తున్నారని అన్నారు. యువ నాయకులు విద్యాశాఖ మంత్రిగా యువతకి స్పూర్తి దాయకమైన లోకేష్ బాబు ఆశయాలకు అనుగుణంగా మదనపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రాణం ఉన్నంతవరకు అండగా ఉంటానని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీల అభ్యున్నతే ధ్యేయంగా స్వర్గీయ నందమూరి తారక రాముని దివ్య ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధికి నిస్వార్థంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా తెలుగుదేశం కుటుంబ సభ్యులకు నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు 20వ వార్డు కౌన్సిలర్ తులసి,పణికర్



రెడ్డి,నవీన్ చౌదరి,గిరీష్ కుమార్,దొరస్వామి నాయుడు, చిన్న మహేష్,మాజీ కౌన్సిలర్లు బాబు నాయుడు, రాధమ్మ,పులి మహాలక్ష్మి,లక్ష్మీదేవి,బొమ్మిశెట్టి పురుషోత్తం, రాటకొండ శ్రీనివాసులు నాయుడు,యర్రబల్లి వెంకట రమణారెడ్డి, రమేష్ రెడ్డి,కంచర్ల శ్రీనివాసులు నాయుడు, విజయమ్మ,బైగారి భారతీ రాజా నాయుడు,జాఫరు స్నీషా,జీవి నాయుడు,జెసిబి వేణు,డాన్స్ రెడ్డెప్ప,బెల్లె రెడ్డి ప్రసాద్,రెడ్డి రాయల్,విజయమ్మ,నాగమణి,నంది ని రాయల్,నిస్సార్ అహ్మద్,ఆర్.ఆర్.వీధి బాబా,బోనాసి జాన్ బాబు,గురు మంచూరు,ఖాదర్,నయాజ్,పూజారి అంజి,హొటల్ శంకర్,చల్లా చలపతి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉద్యాన పంటల సాగు స్థితిగతులపై చర్చ, విస్తరణ : హాజరైన ఉద్యాన శాస్త్ర వేత్తలు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం అనంతరాజు పేట ఉద్యాన కళాశాలలో శుక్రవారం ప్రాంతీయ పరిశోధన, విస్తరణ సలహా మండలి సమవేశం నిర్వహించనున్నారు. ఈ సమవేశానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ కే.గోపాల్ ఉద్యాన పట్టుపరిశ్రమశాఖ సంచాల కులు డాక్టర్ కే.శ్రీనివాసులు హాజరుకానున్నారు. వీరితో పాటు పరిశోధన సంచాలకులు డాక్టర్ కేటీ వెంకటరమణ విస్తరణ సంచాల కులు డాక్టర్ బీ.గోవిందరాజులు సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సీ.మధుమతిలు హాజరై ఈ సమావేశాలను నిర్వహిస్తారు. రాయలసీమ జిలాల్లో సాగులో ఉన్న వివిధ రకాల ఉద్యాన పంటలు వాటి సాగు స్థితి గతులపై చర్చలు, సమస్యలు, పరిష్కార మార్గాలపై చర్చిస్తారు. అలాగే క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటన్న పలు సమస్యలపై పరిష్కారం దిశగా తీసుకోవాల్సిన చర్యలు నూతన పరిశోధనలకు అవకాశం తదితర అంశాలపై చర్చించి భవిష్యత్ పరిశోధన, విస్తరణ కార్యచరణ



ప్రణాళికను రూపొందించనున్నారు. ఈ మేరకు విస్తరణ సంచాలకులు డాక్టర్ బీగోవిందరాజులు, సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సి మధుమతి, అనంతరాజుపేట ఉద్యాన కళాశాల డాక్టర్ పీటీ శ్రీనివాసులు తెలిపారు. గురువారం అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో అధ్యాపకులు, శాస్త్ర వేత్తలతో సమావేశమై ప్రాంతీయ పరిశోధన, విస్తరణ సలహామండలి సమావేశ ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల తర్వాత ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహిస్తున్న ఈ సమావేశాలను విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలు బాధ్యాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశాలకు రాయలసీమ జిల్లాల నుంచి ఉద్యాన శాఖ అధికారులతో పాటు, ఉద్యాన శాస్త్రవేత్తలు,ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకంలో పనిచేసే అధికారులు హాజరవుతారన్నారు. అలాగే రైతులు కూడా పెద్ద సంఖ్యలో తరలి వస్తారన్నారు. ఈ సమవేశాల్లో ఉద్యాన పరిశోధన స్థానాలు, కృషి విజ్ఞాన కేంద్రాల పరిశోధన, విస్తరణ కార్యక్రమాల ప్రగతి నివేదికపై చర్చిస్తారన్నారు. అలాగే వివిధ జిల్లాల నుంచి హాజరైన రైతులు ఆయా జిల్లాల వారిగా ఉద్యాన పంటలలో గమనించిన సమస్యలపై చర్చిస్తారన్నారు. ఈ సమవేశాల్లో చర్చల అనంతరం పరిశోధన, విస్తరణ విభాగాల్లో అంతరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యచరణ రూపొందిస్తామన్నారు.

## మినీ మహానాడు రాజంపేటకు తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మినీ మహా నాడుకు రాజంపేటకు భారీగా తరలివెళ్లిన సిద్ధవటం మండలం తెలుగు తమ్ముళ్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివరపు మోహన్ రెడ్డి , మండల క్లస్టర్ ఇంచార్జి దారపునేని దశరథ రామానాయుడు (దశ) వారు మాట్లాడుతూ గురువారం ఉదయం రాజంపేటలో ఏబీ చంద్ర రెడ్డి కళ్యాణ మండపంలో నిర్వహించిన మినీ మహానాడుకు మండలం నుంచి భారీగా తరలి వెళ్లామని వారన్నారు ఈనెల 27, 28, 29వ తేదీ కడప జరగబోవు మహానాడుకు సిద్ధవటం మండలం నుండి భారీగా తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లాలని వారు తెలియ జేశారుఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశంపార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వీరాభిమానులు, తదితరులు పాల్గొన్నారు



## ఫిజియో థెరపీతో ఆరోగ్య సమస్యలకు పరిష్కారం : ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని సచివాలయ ఉద్యోగులు ఫిజియో థెరపీ తో ఆరోగ్య సమస్యలు దూరమైతాయని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి సూచించారు.గురువారంఎంపీడీవో కార్యాలయంలో హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఫిజియోథెరపీ డాక్టర్లు సంతోష్ కుమార్, రమేష్ లు కార్యదర్శులు, సచివాలయం సిబ్బందికి ఫిజియోథెరపీ పై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఫిజియోథెరపీ ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. ఫిజియోథెరపీ కి సంబంధించిన పలు సమస్యలు, పరిష్కారానికి తీసుకోవలసిన జాగ్రత్తలను కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో ఉపేందర్ రెడ్డిలు ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయాల పరిధిలో యోగపై ప్రతి ఒక్కరికి సచివాలయ సిబ్బంది అవగాహనతో పాటువారిపేర్లనుఅప్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో థామస్ రాజా, కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664

# అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు మదనపల్లి నియోజకవర్గం నందు పలు ఆంజనేయస్వామి ఆలయాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో శ్రీరామ్ చినబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయన్నారు.ఆయా ఆలయ కమిటీలు భక్తులకు అన్ని వసతులు కల్పించాయన్నారు.ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాం క్షించారు.కాట్లాటపల్లె ఆంజ నేయ స్వామి ఆలయం ఛైర్మన్ పురాణంవెంకటరత్నం,బొమ్మిశెట్టిపురుషోత్తం,తెలుగు యువతనాయకులు మోడెం శివ కుమార్,శ్యామ్,బీజేపీ యువ నాయకులుశ్రీకాంత్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అపర పరామక్రమశాలి, అంజనీసుతుడు హనుమంతుడు

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : అపర పరామక్రమశాలి, వాయునందనుడు హనుమంతుడని మదనపల్లె కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం రామరావు కాలనీ చీకలిగుట్ట అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొని,స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ఆరాధన,సేవకు నిలువెత్తు సాక్ష్యం హనుమంతుడని కొనియాడారు.రామాయణ ఘట్టంలో హనుమంతుడి సేవ అమోఘమని,రాముడిని గుండెలో పెట్టుకున్న అపర భక్తుడు అన్నారు.రామాయణం పరిపూర్ణం కావడంలో ఆంజనేయుడు పాత్ర కీలకమన్నారు. నమ్మకం అనే పదానికి నిలువెత్తు ప్రతిరూపమని,శ్రీరాముడిని నమ్మిన బంటుగా ఆయన జన్మ చరితాత్మకమన్నారు.ప్రతి ఒక్కరూ శ్రీరాముడు చూపిన సన్మార్గంలో పయనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ పీర్ పాల్గొన్నారు

## వానరానికి ఓబులవారిపల్లెలో ఆలయ నిర్మాణం

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలో ఓబులవారిపల్లి వాసులు మరణించిన వానరానికి, మరణించిన స్థలంలోనే ఒక ఆలయాన్ని నిర్మించ నున్నట్లు స్థానికులు చెబుతున్నారు.అదే విధంగా హనుమాన్ జయంతి పురస్కరించుకుని ఉత్సవాలను నిర్వహిస్తామని కూడా స్థానికులు తెలిపారు.వానరం చనిపోయిన చోటనే మొదటిగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసి నామని , అలాగే గ్రామ పెద్దలు, దాతలు సహకారం తో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం చేపట్టామని తెలిపారు.కాగా కొంతమంది వానరం మరణించిన స్థలంలోనే ఆలయం కట్టడం పై కొంతమంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనప్పటికీ దేవాలయాన్ని కట్టి పూజలు నిర్వహిస్తామని తెలియజేస్తున్నారు.



## లక్కిరెడ్డిపల్లిలో ఘనంగా తిరంగ ర్యాలీ



**లక్కిరెడ్డిపల్లి,మేజర్ న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి మండలంలో టీడీపీ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యం లో ప్రజానికమంతా ఎనలేని దేశభక్తిని చాటుతూ ఉగ్రవాధ కాల్పుల్లో మృతి చెందిన జవాన్ మురళి నాయక్ మృతికి సంఘి బావంగా ఉగ్రదాడిలో అమరులైన భారత జవాన్లను స్మరించుకుంటూ మురళి నాయక్ అమర హై, భారత్ మాతాకీ జై అంటూ జాతీయ జెండాలతో స్థానిక తహసీల్దార్ ఆఫీస్ నుండి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. మహా అద్భుతంగా జరిగిన ఈ కార్యక్రమం లో నియోజక వర్గ టీడీపీ నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొని జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. మూడు రోడ్లకూడలి వద్ద మురళి నాయక్‌కి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనుముల మదన్మోహన్ తో పాటు, మాజీ జెడ్పిటిసి రెడ్డియ్య యాదవ్, రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జయరాం సిద్ధంగా వెంకటరామిరెడ్డి దేవనాథరెడ్డి పాపయ్య రెడ్డయ్య రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం డి షఫీ నాయక్, షేక్ ఆరీఫ్, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకటరామరాజు,సయ్యద్ మసూద్,ముక్తార అహ్మద్, మహమ్మద్ అలీ,కూటమి నాయకులు , మండల అధికారులు, ప్రజలు యువత విశేషంగా పాల్గొన్నారు.



## జనసేనపార్టీ కార్యాలయంలో జనసేన సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమం




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం బైపాస్ నందు గల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమం .ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి శ్రీ తాతంశెట్టి నాగేంద్ర , జోగినేని మనీ , పగడాల చంద్ర మరియు వెంకటేష్ మాదాసు నరసింహ గొబ్బూరు హరిరాయిల్ కటికం నాగేంద్ర, శివకుమార్ ,పసుపులేటి వెంకటరమణ నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కిట్లు పంపిణీ కార్యక్రమంలో శ్రీ అరవ శ్రీధర్ మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వపు ఆవశ్యకతను మరియు ఉపయోగాలను తెలియజేశారు. అలాగే మండల పరిధిలోను పంచాయతీ పరిధిలోను సభ్యత్వాలను వచ్చే సంవత్సరం నాటికి అధిక మొత్తంలో చేస్తామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ఏ నాయకుడికి రాని ఆలోచన శ్రీ పవన్ కళ్యాణ్ ఆలోచించి కార్యకర్తల కోసం అభిమానుల కోసం పార్టీ శ్రేయస్సు కోరేవారికి తమ వంతు బాధ్యతగా నిలబడాలని క్రియాశీలక సభ్యత్వాలు చేపించడం జరిగింది.సభ్యత్వపు కిట్లు పంపిణీ కార్యక్రమంను జయప్రదం చేసినందుకు నాయకులకు మండల పంచాయతీ గ్రామ ప్రజలకు వీర మహిళలకు, మీడియా మిత్రులకు, పోలీసు సిబ్బందికి వర్ధన గారి ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.

# వికసిత్ ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనే సాకారం

– మినీ మహానాడులో ఆర్.జె.వెంకటేష్ వ్యాఖ్యలు





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : వికసిత్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ తెలిపారు.గురువారం మదనపల్లి ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన మినీ మహానాడు సభకు మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా అధ్యక్షత వహించారు.నియోజకవర్గంలోని అన్నిమండలాల నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.ఇందులో భాగంగా మిని మహానాడుకు హాజరైన రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ 1982లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపిస్తున్నట్ల ప్రకటించారని,అప్పటి వరకు ఏపీలో కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘంగా అధికారంలో ఉండి ఒకే సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తూ బడుగు, బలహీన వర్గాల ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్నదని అందు కోసం ఎన్టీఆర్ తెలుగు ప్రజల కోసమే తెలుగుదేశం పార్టీని స్థాపిస్తునట్లు పేర్కొన్నార న్నారు. తెలుగుదేశం పార్టీ శ్రామికుల రక్తంలో నుండి పుట్టిం దని,యువత కోసం నడుం బిగిస్తుందని ,మహిళలకు పెద్దపీట వేస్తుందని హామీలు ఇస్తూ 9 నెలలు రాష్ట్రం అంతా పర్యటించి అధికారంలోకి తీసుకొచ్చాడని ,ప్రపం చంలో ఏ రాజకీయ పార్టీ కూడా తొమ్మిది నెలలో అధికారం చేపట్టిన సందర్భం లేదని తెలిపారు.అధికా రంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలను ప్రజలకు పరిచయం చేసిన తొలి ముఖ్యమంత్రిగా భారతదేశ చరిత్రలో మిగిలిపోయారని,ప్రస్తుతం ఇస్తున్నటువంటి బియ్యం కేజీ రెండు రూపాయలతో ఆనాడు ఇచ్చారని భారత దేశంలోరెండు రూపాయలు కిలో బియ్యం ఇచ్చిన మొట్ట మొదటిముఖ్యమంత్రిఎన్టీరామారావు అని తెలిపారు. అదేవిధంగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారని,పక్కా గృహాల నిర్మాణానికి శంకుస్థాప నలుచేశారని ,రైతులకుస్లాబ్‌సిస్టంలో ఉచితంగా కరెంటు ఇచ్చారని ఈ విధంగా అనేక సంక్షేమ పథకా లకు ఆధ్యుడని కొని యాడారు.ఆ మహానుభావుడు పెట్టిన పార్టీని మహానాడు ఆయన పుట్టినరోజు సందర్భంగా 27,28,29 తేదీల్లోజరుపుకోవడం ఆనవాయితీ అని ఈసారి కడపకు పెద్దఎత్తున ప్రజలు తరలి రావాలని కోరారు.ఎన్టీ రామారావుస్థాపించిన పార్టీని సీఎం చంద్రబాబు నాయుడు తన మేధస్సు ద్వారా మరింత ముందుకు తీసుకుపోతున్నారన్నారు. అభివృద్ధికి అర్థం చంద్రబాబునాయుడుని ఆనాడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రవేశపెట్టినపుడు అందరూ ఆయనని ఎగతాళి చేశారని, ఐటీ అన్నం పెడుతుందా కంప్యూటర్ అన్నం పెడుతుందా అని అప్పటి ప్రతిపక్ష నేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విమర్శించే వారిని ఈనాడు ఐటీ ఉండడం వలన ప్రతి మధ్యతరగతి వ్యవసాయకుటు ంబంలోనిరైతులుపిల్లలందరూ విదేశాల లో లక్షలాది రూపాయలు అర్జిస్తున్నారని,ఐటీ లేకపోతే చాలా నిరుద్యోగం ఉండేదని ఇప్పుడు ఏఐ(ఆర్టిఫిషియల్‌ఇంటలిజెన్స్)నుచంద్రబాబు నాయుడు ప్రమోట్ చేస్తున్నారని 2047కి వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడమే అధ్యాయంగా పనిచేస్తున్నారని నారా లోకేష్ భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ నాయకుడని, నాయకత్వ లక్షణాలు పూర్తిగా పుణికిపుచ్చుకున్నాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మార్పురి సుధాకర్ నాయుడు,అధిక సంఖ్యలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన కఠిన చర్యలు తప్పవు

## పీస్ కమిటీ మీటింగ్‌లో హెచ్చరించిన డీఎస్పీ కృష్ణమోహన్



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం మడితాడు గ్రామపంచాయతీ జీకే రాచ పల్లి నడిమి తురకపల్లి సరిహద్దుల్లో బహుతా నది తీరాన వెలిసిన మడితాటమ్మ తిరుణాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన కఠిన చర్యలు తప్పవని రాయచోటి డిఎస్పి కృష్ణమోహన్ తెలిపారు. గురువారం సుండుపల్లి పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన పీస్ కమిటీ కార్యక్రమంలో నందు రాయచోటి డిఎస్పి మాట్లాడుతూ హిందువులు సోదరులు ముస్లిం సోదరులు ఐక్యతతో మెలగాలని గతంలో జరిగిన సంఘటనలు మళ్లీ జరగకుండా చూసుకోవాలని తెలియజేశారు. 26వ తేదీ జరిగే జాతర సమయంలో బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఇలాంటి ఇబ్బందికర సంఘటనలు తలెత్తిన వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని తెలియాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి, సుండుపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకంపై తీవ్రస్థాయిలో విమర్శలు

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కరువు ప్రాంతాలలో ప్రజలకు ముఖ్యంగా పేదవారికి ఆసరాన్ని కల్పిస్తూ ఆధారంగా ఉన్న ఈ పథకం నేడు చాలా కష్టాల కడలిలో అక్కడ పనిచేసే సిబ్బంది మూడు నెలల నుంచి వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మరియు ముఖ్యంగా ఉపాధి హామీ కూలికి వెళుతున్న శ్రామికులకు దాదాపు 50 రోజుల నుంచి వారి పని చేసిన దానికి కూలి రాక ఎప్పుడు వస్తుందో తెలియక ఎదురు చూస్తున్నారు ఒకప్పుడు ఎంతో మంచి ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ పథకం నేడు కూలి ఆలస్యం కావడంతో ప్రజల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి ముఖ్యంగా పేదవారు గిరిజనులు ఇక్కడ కూలి పనికి వెళుతూ ఉంటారు వారి జీవన విధానం అంతంత మాత్రమే ఉంటుంది వారికి ఇలా ఆలస్యం కావడం వారి జీవనంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కూలీల వేతనంపై జోక్యం చేసుకొని వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని మరియు కూలీలకు సాంత్వన చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటారని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు